ప్రజాశక్తి
శనివారం 2 మార్చి 2024

విశాఖపట్నం

అనకాపల్లి

విద్యాదీవెన చెక్కు అందజేస్తున్న అనకాపల్లి కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

విద్యాదీవెన నిధులు జమ

- విశాఖలో రూ.34.73 కోట్లు, అనకాపల్లిలో రూ.26.54 కోట్లు విడుదల

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో జగనన్న విద్యాదీవెన కింద రూ.34.73 కోట్ల నిధులను 44,177 మంది విద్యార్థులు, తల్లుల ఉమ్మడి ఖాతాల్లో జమచేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. 2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకుగల త్రైమాసికానికి జగనన్న విద్యా దీవెన నిధుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పామర్రు నుంచి ప్రారంభించగా, జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరం నుంచి కె.మయూర్ అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే 44,177 మంది విద్యార్థులు, తల్లుల ఉమ్మడి ఖాతాల్లో రూ.34,72,64,615 జగనన్న విద్యాదీవెన నిధులు జమ అయినట్లు తెలిపారు. అనంతరం జగనన్న విద్యాదీవెన నిధుల నమూనా చెక్కును తల్లులు, విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, రాష్ట్ర యాత సంక్షేమ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పిల్లి సుజాత, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రామారావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె.శ్రీదేవి, ఇతర అధికారులు, పలు కళాశాలల విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.

అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో 39,773 మంది విద్యార్థులకు రూ.26,54,02,727 విద్యాదీవెన సొమ్మును వారి తల్లుల ఖాతాలలో జమ చేసినట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన విద్యాదీవెన కార్యక్రమంలో విద్యాదీవెన చెక్కును కలెక్టర్ అందజేశారు. జెడ్‌పి వైస్ చైర్‌పర్సన్ బి.వరాహ సత్యవతి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాదీవెన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ డిడి కె.రాజేశ్వరి, ఎస్‌సి సంక్షేమ శాఖ డిడి అజయ్ బాబు, ఎటిడబ్ల్యుఓ నాగశిరీష, విద్యార్థులు, వారి తల్లులు పాల్గొన్నారు.

వాల్తేరు రైల్వే డివిజన్‌కు రికార్డు స్థాయి ఆదాయం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాల్తేరు రైల్వే డివిజన్‌లో గత సంవత్సరంతో పోలిస్తే నాన్-ఫేర్ కమర్షియల్ ఆదాయం గణనీయంగా 48 శాతం పెరిగిందని వాల్తేర్ డివిజన్ డిఆర్ఎం ఎం.సౌరభ్ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాల్తేర్ డివిజన్ నాన్-ఫేర్ కమర్షియల్ ఆదాయం ఏప్రిల్ 2023 నుంచి ఫిబ్రవరి 2024 నాటికి రూ.7.61 కోట్లకు చేరుకుందని, ఎయిర్ కండిషన్డ్ లాంజ్‌లు, కోచ్ రెస్టారెంట్లు, బైక్ అద్దెలు, వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రకటనలు వంటి కార్యక్రమాలు ఈ వృద్ధికి దోహదపడ్డాయని తెలిపారు. కోచ్ రెస్టారెంట్లను మరిన్ని స్టేషన్లకు విస్తరించడం, 15 అమృత్ స్టేషన్లలో ఫుడ్ కోర్టులు, వాణిజ్య జోన్లను ప్రవేశపెట్టడం, బ్యాగేజీ స్కానింగ్, స్టేషన్ స్థలాన్ని లీజుకు ఇవ్వడం వంటి అదనపు ప్రణాళికలను ఆదాయార్జనకు తయారుచేస్తున్నామని తెలిపారు.

'ఉపాధి'లో ప్రగతి

- కూలీలకు 112.96 లక్షల పనిదినాలు
- ఎస్‌టిలకు పని కల్పనలో జిల్లాకు ప్రథమ స్థానం

ఉపాధి హామీ పనుల్లో భాగంగా రాంబిల్లి మండలం క్రిష్ణంపాలెంలో మామిడి మొక్కలకు రింగ్ ట్రెంచ్ ఏర్పాటు చేసిన దృశ్యం

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద 2023-24 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశిత లక్ష్యానికి మించి ఉపాధి పనులు జరిగాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ కూలీలకు 112 లక్షల పనిదినాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించగా ఈ ఏడాది ఫిబ్రవరి మాసాంతానికి 112.96 లక్షల పనిదినాలు (100.85 శాతం) కల్పించారు. జిల్లాలోని 24 మండలాలు, 645 పంచాయతీల్లో 2.84 లక్షల జాబ్‌కార్డులున్నాయి. మూడు లక్షల మందికి పైగా వేతనదారులు వున్నారు. ఎస్‌టి కుటుంబాలకు పని కల్పించడంలో రాష్ట్రంలోనే జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. నమోదైన ఎస్‌టి కుటుంబాల్లో 87 శాతం కుటుంబాలకు జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు పని కల్పించారు. ఇప్పటివరకూ రూ.298.50 కోట్లతో 3,01,488 మందికి పని కల్పించి, 3,00,758 పనులు పూర్తిచేయడంతో జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో వుంది. 122 అమత సరోవర్ చెరువుల నిర్మాణంలో జిల్లా ప్రథమస్థానం సంపాదించింది. సగటు వేతనం రూ.267 లభిస్తోంది. వేతన కల్పనలో జిల్లా తృతీయ స్థానంలో వుంది. పండ్ల తోటల పెంపకానికి డ్వామా అధికారులు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. రైతులకు లబ్ధి చేకూరేలా చెక్‌డ్యామ్‌లు, చెరువులు, కాలువల తవ్వకాలు వంటి పనులు చేపట్టారు. 888 ఎకరాలలో పండ్ల తోట పెంపకంలో చేసిన కృషి మంచి ఫలితాలనిస్తోంది. వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కాంపోనెంట్ పథకం కింద జిల్లాలో 155 సోలార్ స్ట్రీట్స్ లైట్స్ ఏర్పాటు చేశారు. ఉత్పత్తి ఉత్పాదకత పెంపుదల (పిఎస్ఐ)లో భాగంగా తొలిదశలో 150 లక్షలతో వాటర్‌షెడ్ గ్రామాల పరిధిలోని 720 మంది రైతులకు 90 శాతం, 80 శాతం రాయితీతో ఆయిల్ ఇంజిన్లు, టార్పాలిన్లు, స్ప్రేయర్లు, వాటర్ కేరీయింగ్ పైప్స్, బ్రష్ కట్టర్, ఫుట్ స్ప్రేయర్ వంటి వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేశారు.

సమిష్టి కృషితో లక్ష్యానికి మించి పనుల కల్పన

జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్న ప్రణాళికతో పనులు కల్పించాం. దీంతో వలసలు తగ్గాయి. లక్ష్యానికి మించి పనులు కల్పించడంలో వివిధ స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమిష్టి కృషి వుంది. వేసవిలో పనిదినాల కల్పనకు ప్రణాళిక తయారుచేశాం. ఏప్రిల్, మే, జూన్‌లో 68 లక్షల పనిదినాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించాం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నాలుగు వేల ఎకరాల్లో పండ్ల తోటలు, ఉద్యానవనాల పెంపకం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఇ.సందీప్, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్

మిమ్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మిమ్స్ కార్మికులకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విజయనగరం జిల్లా నెలిమర్ల మహారాజా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (మిమ్స్)లో 30 రోజులుగా పోరాడుతున్న 350 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ సిఐటియు విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం సంఘీభావ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ నెలిమర్ల మిమ్స్ కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, బకాయి ఉన్న 7 డిఎలను వెంటనే చెల్లించాలని, వేతన ఒప్పందం చేయాలని, తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని యాజమాన్యానికి నోటీసులు ఇచ్చినా పెడచెవిన పెట్టడంతో 350 మంది కార్మికులు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. ఈ సమ్మె విచ్ఛిన్నం కోసం యాజమాన్యానికి అనుకూలంగా వున్న, సమ్మెలో లేని 30 మంది కార్మికులను మేనేజ్‌మెంట్ ఉపయోగించుకొని వారితో లేబర్ ఆఫీస్‌లో చర్చలు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డిసిఎల్, జెసిఎల్ యాజమాన్యానికి తొత్తుగా వ్యవహరిస్తున్నారన్నారు. కార్మికుల డిమాండ్లను నెరవేర్చకుంటే చలో నెలిమర్ల చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బి.జగన్, ఎం.సుబ్బారావు, జి.అప్పలరాజు, వై.రాజు, వి.కృష్ణారావు, కెవిపి.చంద్రమౌళి, పి.వెంకటరావు, కె.కుమారి, అనపర్తి అప్పారావు పాల్గొన్నారు.

విశాఖలోని ఓ పరీక్షా కేంద్రం వద్ద గుమిగూడిన ఇంటర్ విద్యార్థులు

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- తొలిరోజు ప్రశాంతం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. జిల్లా వ్యాప్తంగా 93 సెంటర్లలో నిర్వహించిన తొలి రోజు పరీక్షకు 42,237 మందికిగాను 41,576 మంది హాజరయ్యారని, 661 మంది గైర్హాజరయ్యారని రీజినల్ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫీసర్ పి.మురళీధర్ తెలిపారు. జనరల్ విభాగంలో 40,566 మందికిగాను 40,000 మంది హాజరుకాగా 566 మంది పరీక్షకు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,671 మందికిగాను 1,576 మంది పరీక్షకు హాజరయ్యారు. 95 మంది గైర్హాజరయ్యారు. ఒక నిమిషం ఆలస్యం నిబంధన అమలులో ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆలస్యమైనప్పటికీ పలువురిని అనుమతించినట్టు మురళీధర్ తెలిపారు.

అనకాపల్లి : జిల్లాలో 38 కేంద్రాల్లో జరిగిన తొలి రోజు పరీక్షకు 14 వేలా 90 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 13 వేలా 624 మంది హాజరయ్యారు. 466 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్టు రీజనల్ ఇంటర్మీడియట్ అధికారి సుజాత తెలిపారు. అనకాపల్లి పట్టణంలో పలు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి, ఎస్‌పి మురళీకృష్ణ సందర్శించారు. బందోబస్తు ఏర్పాట్లును ఎస్‌పి పర్యవేక్షించి సిబ్బందికి సూచనలు చేశారు. అదనపు ఎస్‌పి బి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలకు 22 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ ఉమామహేశ్వరి తెలిపారు. 247 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 225 మంది హాజరైనట్లు చెప్పారు.

నక్కపల్లి: నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఉదయం 8:30 గంటలకే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. నక్కపల్లి సిఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రెండు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గొలుగొండ: మండలంలోని కేడిపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక విద్యార్థులతో పాటు గొలుగొండ గురుకుల, కస్తూర్బా గాంధీ కళాశాల, ఎల్ఎన్ఎం నాయుడు ప్రైవేటు జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని నర్సీపట్నం రూరల్ సిఐ బి.హరి, గొలుగొండ ఎస్సై కృష్ణారావు పరిశీలించారు.

కొత్తకోట: రావికమతం మండలం కొత్తకోటతో పాటు రోలుగుంట, రావికమతంలో 282 మంది విద్యార్థులకు గాను 276 మంది పరీక్షకు హాజరయ్యారని ప్రిన్సిపాల్ ప్రభాకరరావు తెలిపారు. విద్యార్థులకు తాగునీరు, వైద్య సదుపాయం ప్రతి గదిలో ఫ్యాన్, లైటింగ్ వసతులు కల్పించామన్నారు. 22 సిసి కెమేరాల నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు.

సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి అమర్‌నాథ్, వైసిపి నేత భరత్‌కుమార్

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి- కశింకోట : మండలంలో వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ శుక్రవారం ప్రారంభించారు. కశింకోట సిసి రోడ్డులు, కొత్తపల్లి, తాళ్ళపాలెంలో సచివాలయం భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయడు, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్ల శ్రీనివాసరావు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, సర్పంచ్‌లు మంత్రి జయ రజనీ, కరణం శ్యామ్ సన్, రెల్లి నాగయ్యమ్మ, లగిశెట్టి భవానీ గణేష్, ఇందల ముసలినాయడు పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- అనకాపల్లి : ఏప్రిల్ 25వ తేదీన జరిగే ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ తెలిపారు. శుక్రవారం డిఈఓ కార్యాలయంలో గురుకుల విద్యాలయాల సంస్థ పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉన్నత పాఠశాల విద్యకు ఎపిఆర్ఎస్ కేట్, ఇంటర్మీడియేట్, డిగ్రీలకు ఎపిఆర్ జెసి, డిసి సెట్ ప్రవేశ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. మార్చి1 నుండి 31వ తేదీ వరకు http://aprs.apcfss.in అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎపిఆర్‌జెసి (బాలురు) నర్సీపట్నం ప్రిన్సిపాల్ వివి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నర్సీపట్నంలో బాలుర, విజయనగరం జిల్లా తాటిపూడిలో బాలికల విద్యాలయాలు వున్నాయని చెప్పారు. నర్సీపట్నం బాలుర గురుకుల విద్యాలయంలో 5వ తరగతిలో ప్రవేశానికి 80 సీట్లు, 6, 7, 8 తరగతులకు ఖాళీలను బట్టీ సీట్లు వుంటాయని చెప్పారు. తాటిపూడి ప్రిన్సిపాల్ డి.ప్రమీలాదేవి పాల్గొన్నారు.

ఇంటి స్థలాల హక్కు పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలకు పట్టాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఇందులో పాల్గొని లబ్ధిదారులకు ఇంటి స్థల హక్కు పత్రాలను అందజేశారు. 435 మందికి మంజూరైనట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, రెవెన్యూ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ సమావేశం

సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిపి సూరిబాబు

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని తగరంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా ఎంపిపి, హాస్పిటల్ కమిటీ చైర్మన్ గొర్లి సూరిబాబు హాజరై వివిధ అంశాలపై చర్చించారు. హాస్పిటల్ కావల్సిన సామాగ్రి, ఇతర సామాన్లు కొనుగోలుకు వివిధ అంశాలపై తీర్మానించారు. హాస్పిటల్లో మట్టి ఫిల్లింగ్, మొక్కలు వెయ్యడం కోసం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్, డాక్టర్లు జి పావని, డి నీలిమ రాణి, వైస్ ఎంపీపీ అయితే ఆనందరాము, ఎంపీటీసీలు పన్నీరు కొండలరావు, జోగా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజా పోరాటంతో రోడ్డు పునర్నిర్మాణం

సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం

ప్రజాశక్తి -అనకాపల్లి

ప్రజా పోరాటం ద్వారానే అనకాపల్లి నుండి అచ్యుతాపురం రోడ్డును పునర్నిర్మాణం ప్రారంభమైందని, ఇది ప్రజా పోరాట పోరాట విజయమని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం అనకాపల్లి సిపిఎం కార్యాలయంలో శుక్రవారం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వివి.శ్రీనివాసరావు, ఆర్.రాము, గంటా శ్రీరామ్‌తో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అత్యంత అధ్వానంగా తయారైన రోడ్డును విస్తరణ పేరుతో ఏళ్ల తరబడి నిర్మించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. ఇటీవల కాలంలో సిపిఎం, అఖిల పక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పోరాటంతో ఫిబ్రవరి 29వ తేదీన స్థానిక శాసనసభ్యులు పనులు ప్రారంభించారని, దీనిని సిపిఎం హర్షిస్తుందని పేర్కొన్నారు. రూ.6.5 కోట్లు విఎంఆర్‌డిఏ నిధులతో జరుగుతున్న ఈ పనులను స్వాగతిస్తున్నామన్నారు. అయితే భారీ వాహనాలు రాకుండా కట్టడి చేయడంతో పాటు ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారాన్ని కూడా చూపాలని డిమాండ్ చేశారు. ఎస్ఈజెడ్, ఫార్మా తదితర కంపెనీలకు వెళ్లే భారీ వాహనాలకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, భవిష్యత్తులో రోడ్డు విస్తరణ చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. ఈ పోరాటంలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

స్వల్పంగా పెరిగిన పండుమిరప ధర

గిట్టుబాటు కాదంటున్న రైతులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండల కేంద్రంలో శుక్రవారం వారపు సంతలో మిరప పళ్ళు ధర స్వల్పంగా పెరిగింది. మిరపపండ్లు పండించే రైతులు అమ్మకానికి బస్తాలతో సంతకు తెస్తారు. వీటిని కొనుగోలు చేయడానికి జిల్లా నలుమూలాల నుంచి అధిక సంఖ్యలో కొనుగోలుదారులు వస్తారు. శుక్రవారం నాటి సంతకు అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో పరిధిలోని మోసయ్యపేట, రామన్నపాలెం, జంగులూరు, భోగాపురం, గొర్లి ధర్మవరం, దుప్పుతురు, నాయనమ్మ పాలెం , కోణం పాలెం, తట్టవానిపాలెం, మడుతురు, చీమలపల్లి తదితర గ్రామాల నుంచి రైతులు మిరప పళ్ళు ద్విచక్ర వాహనాలు, ఆటోలపై తీసుకువచ్చారు. వారం రోజుల క్రితం కుంచం మిరప పండ్లు రూ.100 ధర పలకగా, ఈ వారం రూ.130కు పెరిగింది. కుంచం దగ్గర ఒకసారిగా రూ.30 పెరగడంతో కొనుగోలుదారులు వెనకంజు వేశారు. అయితే పండించిన రైతులు తమకు గిట్టుబాటు కావడం లేదని చెబుతున్నారు. మిరప నారు నాటినప్పటి నుంచి క్రిమిసంహారక మందులు, ఎరువులు కొనుగోలుకు, మొక్కలకు నీరు పెట్టడానికి, కలుపు తీయడానికి, పళ్లు తెంపడానికి కూలీలు ఖర్చు ఎక్కువ మొత్తంలో పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు. ధర ఆశాజనకంగా లేకపోవడం వలన కష్టానికి తగిన ఫలితం ఉండటం లేదని, కుంచం రూ.200కు అమ్మితే లాభసాటిగా ఉంటుందని రైతులు చెబుతున్నారు.

31లోగా బకాయిలు చెల్లిస్తే వడ్డీ మాఫీ

ప్రజాశక్తి-అనకాపల్లి : జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలో ఆస్తి, ఖాళీ జాగా బకాయి పన్నులను, ఈ ఆర్థిక సంవత్సరం పన్ను ఒకేసారి ఈనెల 31లోగా చెల్లిస్తే వడ్డీ మాఫీ వర్తిస్తుందని జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు తెలిపారు. జోనల్ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఆస్తి పన్నును సంబంధిత సచివాలయంలో గాని, జోనల్ కార్యాలయంలో గాని, ఆన్లైన్ నెట్ బ్యాంకింగ్ ద్వారా గాని చెల్లించి రసీదు పొందాలన్నారు.

సిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈనెల 7న పిసినికాడలో జరగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభను ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎంపీ డాక్టర్ బివి సత్యవతి పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులకు సమావేశంలో మాట్లాడారు.

జాతీయ గీతంపై పోటీలు

ప్రజాశక్తి-అనకాపల్లి : జాతీయగీతం జన గణ మన గీతాన్ని అంతర్జాతీయ యునెస్కో ప్రపంచ ఉత్తమ జాతీయ గీతంగా గుర్తించిన శుభ సందర్భంగా స్థానిక సిద్దార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు బల్లా నాగభూషణం అధ్వర్యాన జివిఎంసి గొల్లవీధి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. ముగ్గురు విజేతలకు ప్రశంసాపత్రాలు, వేమన శతకం పద్యాల పుస్తకాలను బహుమతులుగా అందజేశారు.

సత్యనారాయణ సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-అనకాపల్లి : కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్లో పర్యవేక్షకులుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన బెల్లం సత్యనారాయణ సేవలు అందరికీ ఆదర్శనీయమని జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి అభినందించారు. శుక్రవారం జరిగిన సత్యనారాయణ అభినందన సభకు జెసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సబ్బవరం వంటి క్లిష్టమైన మండలంలో పనిచేసి అందరి మన్ననలు అందుకున్నారని చెప్పారు. అనంతరం సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి దయానిధి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ ఏ.శ్రీనివాసరావు, కేఆర్‌సిసి ఎస్‌డిసి సుబ్బలక్ష్మి, నర్సీపట్నం ఏఓ వి.ప్రకాష్ రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రామాలయాన్ని సందర్శించిన టిటిడి అధికారులు

ప్రజాశక్తి- కె.కోటపాడు : తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మండలంలోని వారాడ శివారు యడ్లవానిపాలెం రామాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పురాణ పండితులు ఎస్‌కే చంద్రమౌళీశ్వర శర్మ మాట్లాడుతూ డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ఆదేశాల మేరకు ఇక్కడి రామాలయానికి ఉత్సవ మూలవిరాట్ విగ్రహాలను అందజేసేందుకు తగిన అనుకూల పరిస్థితులు ఉన్నవి లేనివి పరిశీలించేందుకు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో రామాలయ కమిటీ సభ్యురాలు ఎడ్ల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ

ప్రజాశక్తి-మునగపాక తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన మండలంలోని గవర్ల అనకాపల్లి, కాకరాపల్లి గ్రామాలకు చెందిన మత్తుర్తి వెంకటరావు, వాసా అప్పారావు కుటుంబ సభ్యులను చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబాలకు టిడిపి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, ప్రగడ నాగేశ్వరరావు, దాడి రత్నాకర్, దొడ్డి శ్రీనివాసరావు, జనసేన నాయకులు సుందరపు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరిని కలిసిన టిడిపి నేతలు

అనకాపల్లి : చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమం ముగించుకొని తిరిగి వెళుతున్న సందర్భంగా టిడిపి జిల్లా నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. విశాఖపట్నం ఎయిర్ పోర్టులో టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు, చోడవరం, యలమంచిలి నియోజవర్గాల ఇన్‌ఛార్జులు బత్తుల తాతయ్య బాబు, ప్రగడ నాగేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ వీడ్కోలు పలికారు.

భువనేశ్వరిని కలిసిన బుచ్చిరాజు

సబ్బవరం : చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని యలమంచిలి నియోజకవర్గం అచ్యుతపురంలో తెలుగు యువత అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు పిబివిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు) సతీ సమేతంగా మర్యాదపూర్వకంగా పుష్ప గుచ్ఛం అందజేశారు.

పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు పథకంలో భాగంగా మండలంలోని బోయిలకింతాడ గ్రామానికి చెందిన పలువురికి పట్టాదారు పాస్ పుస్తకాలను ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు తారువ గ్రామంలో శుక్రవారం అందజేశారు. గ్రామంలో 980 మందికి పట్టాలు మంజూరైనట్లు బోయిలకింతాడ సర్పంచ్ బూరె బాబురావు తెలిపారు. కార్యక్రమంలో వెంట వీఆర్వో నాగేశ్వరరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మృతులకు కొవ్వొత్తులతో నివాళి

ప్రజాశక్తి-చోడవరం : ఎస్‌సి రిజర్వేషన్ ఎబిసిడి వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం జరుగుతున్న సుదీర్ఘ పోరాట కాలంలో ప్రాణాలర్పించిన వారికి సంతాప సూచికంగా స్థానిక అంబేద్కర్ భవన్లో శుక్రవారం మాదిగ ఉద్యోగుల సంఘం, రెల్లి హక్కుల నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం కొవ్వొత్తిన వెలిగించి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్తా శ్రీనివాసరావు, నాయకులు కండెల్లి వెంకట్రావు, అత్తోటి వజ్రభూషణం పోరాట సమితి రాష్ట్ర నాయకులు యర్రంశెట్టి వరప్రసాద్ ప్లాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన పాదయాత్ర

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అచ్యుతాపురం-అనకాపల్లి రహదారిని పునర్నిర్మించాలని కోరుతూ రావి దేవుళ్ళు రెండవ రోజు శుక్రవారం అచ్యుతాపురం నుంచి అనకాపల్లి వైపు పాదయాత్ర చేపట్టారు. రహదారిపై ప్రయాణం చేస్తున్న ఆటో డ్రైవర్లు, లారీ డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, రైతు సంఘం నాయకులు, రాజకీయ పార్టీ నాయకులు దేవుళ్లకు సంఘీభావం తెలిపారు.

నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు

ప్రజాశక్తి- కె.కోటపాడు : అనకాపల్లి, విజయనగరం జిల్లాల సరిహద్దు గ్రామాల్లో శుక్రవారం భారీ ఎత్తున నాటు సారా తయారీ కేంద్రాలను ధ్వంసం చేసినట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ శైలజారాణి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రెండు జిల్లాల సరిహద్దు గ్రామాలైన పింద్రంగి, కొత్త భూమి, కొత్తవలస మండలం ముసిరాం, రామలింగపురం గ్రామాల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 6,400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు. సారా తయారీదారులు పరారైనట్లు చెప్పారు. ఈ దాడుల్లో చోడవరం, అనకాపల్లి , కొత్తవలస ఎన్ఫోర్స్మెంట్ ఎస్సైలు కిరణ్ మల్లీశ్వరి, షేక్ మీరా సాహెబ్, ఇందిరాదేవి, విజయనగరం జిల్లా ఇన్స్పెక్టర్ ఎన్ రాజేశ్వరి తమ సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

డిఎంహెచ్ఒ డాక్టర్ జగదీశ్వరరావు, డిఐఒ డాక్టర్ జీవనరాణి

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ జగదీశ్వరరావు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఈనెల3న ఆదివారం జిల్లాలో పల్స్‌పోలియో నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని డిఎంహెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు, డిఐఒ డాక్టర్ ఎస్.జీవనరాణి వెల్లడించారు. శుక్రవారం మీడియా సమావేశంలో డిఎంహెచ్ఒ మాట్లాడుతూ, జిల్లాలో ఐదేళ్లలోపు 2,08,163 మంది మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసే లక్ష్యంతో 1002 పోలియో కేంద్రాలు, 74 మొబైల్ బృందాలను ఏర్పాటుచేసి, 4,220 మంది వ్యాక్సినేటర్లు, 92 మంది పర్యవేక్షణ సిబ్బందిని నియమించామన్నారు. జిల్లాలోని అన్ని ఆర్‌టిసి బస్‌స్టేషన్లతోపాటు రైల్వేస్టేషన్లలో మొబైల్ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లావ్యాప్తంగా మురికివాడలు, సంచారవాసులు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణ ప్రాంతాలు, మత్స్యకారుల నివాసాలు, చేరుకోవడానికి కష్టసాధ్యమైన, ప్రయాణ సాధనాలు లేని106 హైరిస్క్ ప్రాంతాలను గుర్తించి, అక్కడున్న 767 మంది చిన్నారులకు 74 మొబైల్ బృందాల ద్వారా పోలియో చుక్కలు వేసేందుకు సూక్ష్మ ప్రణాళిక రూపొందించామన్నారు. పిహెచ్‌సిలు, యుపిహెచ్‌సిలు, వార్డుసచివాయాల వద్ద ఏర్పాటు చేసే పోలియో కేంద్రాల ద్వారా పల్స్‌పోలియోకు ఏర్పాట్లు చేశామన్నారు. 3న నిర్దేశిత పోలియో కేంద్రాలలోను, 4,5 తేదీలలో జిల్లాఅంతటా, 6న జివిఎంసి పరిధిలో మ్యాప్‌అప్ ప్రోగ్రాం నిర్వహించి, అర్హులందరికీ పోలియో చుక్కలు వేసే ఏర్పాట్లు చేశామన్నారు. తల్లిదండ్రులు సహకరించి, సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వచ్చే ఎన్నికల్లో సత్తా చూపుతాం

భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు నేత రమణ

ప్రజాశక్తి -గాజువాక : సమస్యల పరిష్కారానికి గాజువాకలో సిఐటియు ఆధ్వర్యాన భవన నిర్మాణ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి బి శ్రీను, గాజువాక జోన్ అధ్యక్షులు డి రమణ మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వ విధానాలతో భవన నిర్మాణ కార్మికరంగం అంధకారంలోకి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగేళ్లలో రూ.1280కోట్ల సంక్షేమబోర్డు నిధులను ప్రభుత్వం పక్కదారి పట్టించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో భవన నిర్మాణ కార్మికుల సత్తా ఏంటో ముఖ్యమంత్రి జగన్‌కు చూపిస్తామని హెచ్చరించారు. కార్మికుల సంక్షేమానికి కట్టుబడిన వారికే ఓటేయాలని పిలుపునిచ్చారు. ఎం.నాగేశ్వర రావు, శ్రీనివాస రావు, చిట్టిబాబు, ఇమ్మాన్యుయేల్ పాల్గొన్నారు.

రాంబిల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలో భవన నిర్మాణ కార్మికులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.దేవుడునాయుడు, భవన నిర్మాణ సంఘం నాయకులు ఎస్.రాంబాబు, చందక రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గడిచిన ఐదేళ్ల కాలంలో భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు నుండి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల కోసం ఆలోచించని,పార్టీల కోసం వచ్చే ఎన్నికల్లో తాము ఆలోచిస్తామని హెచ్చరించారు.

కశింకోట : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి అందవలసిన సంక్షేమ పథకాలు తక్షణమే ఇవ్వాలని కోరుతూ మండలంలోని నర్సింగబిల్లి సచివాలయం వద్ద నిరసన చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రమణ, ఎం. గోవింద, కె.వంశీకృష్ణ, టి.రమణ, కె.రాజు, ఎన్.చిన్నారావు, కె.కృష్ణ, సిహెచ్. పెంటయ్య, ఎ.అప్పలస్వామి నాయుడు పాల్గొన్నారు.

అనకాపల్లి : భవన నిర్మాణ సంక్షేమ బోర్డుకు తూట్లు పొడిచి కార్మికులకు సంక్షేమ ఫలితాలు అందకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ వైఎన్ భద్రం పిలుపునిచ్చారు. శుక్రవారం మామిడి పాలెంలోకార్మికుల సమావేశంలో మాట్లాడుతూ దారి మళ్లించిన నిధులు తిరిగి సంక్షేమబోర్డుకు జమచేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు గోపాలం మహాలక్ష్మి, మిత్తిపాటికాశి అప్పారావు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని తాళ్లవలస, తాటితూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. తాళ్ల వలస పిహెచ్‌సిలో రూ.64లక్షల నాడునేడు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ 9.08 లక్షల వైద్యఆరోగ్యశాఖ నిధులతో అదనంగా నిర్మించనున్న ఆరు పడకలకు శంకుస్థాపన చేశారు. తాటితూరులో రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. ఏళ్ల తరబడి నివసిస్తున్న 40 మంది పేదలకు ఇళ్ల పట్టాల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ బోని జగ్గమ్మ, ఉప సర్పంచ్ బుద్ధరాజు సత్యనారాయణరాజు, ఎంపిపి డివిఎస్ఎన్ రాజు, జెడ్‌పిటిసి గాడు వెంకటప్పుడు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, ఎంపిడిఒ డాక్టర్ వి.జానకి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎబి మల్లికార్జునరావు, వైద్యులు శోభారాణి, కల్యాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. తాటితూరులో సర్పంచ్ సిరిగిడి సంతోషి, మాజీ సర్పంచ్ దుంపల నాగమణి, వైసిపి నేత ఈశ్వరరావు పాల్గొన్నారు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోపాలపట్నం: జివిఎంసి 92వ వార్డు వెంకటాపురం రెడ్డివీధిలో రూ.8.91 లక్షల వ్యయంతో సిసిరోడ్లు, కాలువల నిర్మాణ పనులకు పశ్చిమ వైసిపి సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, జివిఎంసికోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయుడు, గొంతిన నాగరాజు, కంపర సత్తిబాబు, కంపర కోటేశ్వరరావు, నీలాపు శ్రీనివాసరెడ్డి, లోకేష్ రెడ్డి, బలిజి అభిరామ్, మనోహర్, ధవళ మోహన్, కరణం కన్నారావు, నీలాపు శంకర్రావు, సురేష్, జగదీష్, మద్ది రమణ, పిట్ట పైడిరాజు, సీరపు అప్పారావు, సాడి కనకరాజు, నీలాపు బాలు, నీలాపు రమణమ్మ, బస కోటేశ్వరరావు, నక్క మహాలక్ష్మి, కనక ఈశ్వరరావు, ఇల్లపు సత్యనారాయణ, నానాజీ పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాలకు పెద్దపీట

గాజువాక : జివిఎంసి పరిధిలో మౌలి సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. శుక్రవారం 72వ వార్డులో రూ.39 లక్షలతో మెహర్‌నగర్‌లో సిసిరోడ్డు, చినగంట్యాడ నూకాలమ్మ దేవాలయం వీధిలో డ్రైనేజీ పనులకు స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసారు. వార్డు కార్పొరేటర్ ఎజె.స్టాలిన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఉరుకూటి చందు, భూపతిరాజు సుజాత, సిరట్ల వాసు, మంత్రి శంకరనారాయణ, వార్డు ప్రతినిధులు మహ్మద్ రఫీ, శ్రీరాంరెడ్డి, కాళీ ప్రసాద్ , హకీమ్, కృష్ణారావు, సిపిఐ నేతలుఅప్పారి విష్ణుమూర్తి, జి. ఆనంద్ పాల్గొన్నారు.

న్యూరో వైద్యశిబిరానికి విశేష స్పందన

• 29 మందికి ఉచితంగా సీటీ స్కాన్

రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - ఆరిలోవ : విమ్స్‌లో శుక్రవారం నిర్వహించిన మెగా న్యూరో వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరాన్ని ప్రారంభించిన విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు మాట్లాడుతూ విమ్స్ ఆస్పత్రిలో నూతనంగా ప్రారంభించిన న్యూరాలజీ విభాగం సేవలను ప్రజలకు చేరువచేసేందుకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. బ్రెయిన్‌స్ట్రోక్, తలనొప్పి, వెన్నుముక సమస్యలతో బాధపడుతున్న 205మంది రోగులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. 29 మందికి ఉచితంగా సీటీ స్కాన్, 15 మందికి రక్త పరీక్షలు చేశారు. విమ్స్ ఆసుపత్రిలోమందులు ద్వారా న్యూరో సమస్యలను నయం చేసే ఇద్దరు వైద్యనిపుణులతోపాటు, మరో ఇద్దరు న్యూరో సర్జరీ స్పెషలిస్ట్‌లు అందుబాటులో ఉన్నారని డైరెక్టర్ డాక్టర్ రాంబాబు వెల్లడించారు.

ప్రత్యేక హోదాతోనే నవ్యాంధ్ర అభివృద్ధి

ప్రజాశక్తి - మాధవధార: ప్రత్యేక హోదాతోనే నవ్యాంధ్ర అభివృద్ధి సాధ్యమని, అది ఆందని ద్రాక్ష కారాదని రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసి విభాగం చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. ప్రత్యేకహోదా వస్తే కేంద్రం ఇచ్చే పన్నుల రాయితీలు, తగ్గింపులతో స్వదేశీ,విదేశీ పెట్టుబడుదారులను వచ్చి పరిశ్రమలు పెట్టేందుకు వీలుంటుందని, తద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రాష్ట్ర ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుందన్నారు. ఉత్తరాంధ్ర, రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ప్రత్యేకహోదా సాకారమౌతుందని తిరుపతి సభలో ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించిన నేపథ్యంలో, వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించి గెలిపించాలని వెంకటరావు కోరారు.

చంద్రమౌళికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి- సీతమ్మధార : విఎంఆర్‌డిఎ చైర్మన్‌గా సనపల చంద్రమౌళి శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె రాజు పాల్గొని, చంద్రమౌళికి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మాధవధార నుంచి సిరిపురంలోరి విఎంఆర్‌డిఎ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు

చిన్నపాలెం మసీదుకు వందేళ్లు

- రేపు ప్రత్యేక వార్షికోత్సవ వేడుక
- శ్రీలంక, మహారాష్ట్ర నుంచి మత పెద్దల రాక
- వైభవంగా నిర్వహణకు కమిటీ ఏర్పాట్లు

శత వసంతాల చిన్నపాలెం మసీదు ఇదే...

ప్రజాశక్తి - గాజువాక : జివిఎంసి 77వ వార్డు, పెదగంట్యాడ మండలం, చిన్నపాలెం గ్రామంలో నూర్-ఇ-జామియా మసీదును నిర్మించి వందేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఆదివారం ముస్లిమబాద్‌లో వేడుకను నిర్వహించేందుకు మసీదు కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. 1924 జనవరిలో అప్పటి ముస్లిం పెద్దలు ఈ మసీదును నిర్మించారు. వందేళ్ల వేడుకలో భాగంగా నవజవాన్ ముస్లిమాబాద్ యూత్ ఆధ్వర్యంలో మసీద్ అంతటా డిజిటల్ లైటింగ్‌తో దేదీప్యమానంగా అలంకరించారు. మహారాష్ట్ర, శ్రీలంక నుంచి ముస్లిం మతపెద్దలు వేడుకలో పాల్గొని మహ్మద్‌ప్రవక్త సందేశాన్ని ఇస్తారు. ఆదివారం సాయంత్రం మసీద్‌లో ఖురాన్ పఠనం, బయాన్ కార్యక్రమం అనంతరం విందు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేయాలని గ్రామ పెద్దలు పిలుపునిచ్చారు. జిల్లాల్లోని అన్ని మసీదులకు ఇప్పటికే ప్రత్యేక ఆహ్వానాలు పంపారు. మసీదు వందేళ్ల వేడుకను విజయవంతం చేయాలని మసీదు కమిటీ కోరింది.

ఘనంగా సూరారెడ్డి జన్మదిన వేడుకలు

సూరారెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న వెంకటరెడ్డి

ప్రజాశక్తి- సీతమ్మధార : కెవిఆర్ ఎస్టేట్స్ మేనేజింగ్ పార్టనర్ కాయల సూరారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం సీతమ్మధారలోని తన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి వచ్చి సూరారెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటివే మరిన్ని వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పలువురు వ్యాపారవేత్తలు, అభిమానులు, కెవిఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

92 మందికి 'సినర్జీస్'లో ఉద్యోగాలు

ఆఫర్ లెటర్లతో ఎంపికైన విద్యార్థినులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్ర వారం సినర్జీస్ కాస్టింగ్స్ లిమిటెడ్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో వివిధ విభాగాలకు చెందిన 92 మంది విద్యార్థినులు అదే సంస్థలో ఉద్యోగాలకు ఎంపికయ్యారు. డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 39 మంది, కమర్షియల్ అండ్ కంప్యూటర్ ప్రాక్టీస్ విభాగానికి చెందిన 37 మందికి, కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నలుగురు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగానికి చెందిన 12 మందికి ఉద్యోగాలకు ఎంపిక చేసిన సినర్జీస్ సంస్థ ప్రతినిధులు, వారికి ఆఫర్ లెటర్లు అందజేశారు. ఎంపికైన వారికి ఏడాదిపాటు రూ.14వేలు గౌరవవేతనంతో శిక్షణనిస్తామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ మురళీకృష్ణ, ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి పి శ్రీనివాస్, కమర్షియల్ అండ్ కంప్యూటర్ శాఖాధిపతి డాక్టర్ జి.రాజేశ్వరి, సంస్థ ప్రతినిధులు సుబేదా బేగం, సీనియర్ అధికారి పేరోల్‌పాల్గొన్నారు.

వైసిపి విజయమే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి- గోపాలపట్నం: వైసిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని, జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు అన్నారు. శుక్రవారం కుమారి కల్యాణ మండపంలో 92వ వార్డు ముఖ్యనేతలు, బూత్ కమిటీలతో సమావేశంలో పశ్చిమంలో వైసిపి అభ్యర్థి ఆడారి ఆనందకుమార్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, బండారు వరలక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి ఎంపీ టిక్కెటిస్తే గెలుస్తా : బొడ్డేటి

సిఎం జగన్‌తో కాశీవిశ్వనాథ్

ప్రజాశక్తి-సీతమ్మధార :వైసిపి అభ్యర్థిగా అనకాపల్లి ఎంపి టిక్కెట్ ఇస్తే సర్వశక్తులు ఒడ్డి గెలిచి తీరుతానని వైసిపి సీనియర్ నేత బొడ్డేటి కాశీవిశ్వనాథ్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ పటిష్టానికి శక్తి వంచన లేకుండా పని చేస్తున్నానన్నారు. అనకాపల్లి ప్రాంతంలో అధికంగా వున్న గవర సామాజిక వర్గంలో తనకు మంచి పట్టు వుందన్నారు. 40ఏళ్లుగా సివిల్ ఇంజినీర్‌గా పనిచేస్తూ విశాఖలో స్థిరపడి న్యాయబద్ధమైన వ్యాపారం చేస్తూ, రాజకీయాల్లో వుంటూ ప్రజా సేవ చేస్తున్నానన్నారు. తన కృషిని, పనితీరును పార్టీ గుర్తించి అనకాపల్లి పార్లమెంట్ టిక్కెట్ కేటాయించాలని కోరారు.

వైద్యశిబిరం కిట్‌లను అందజేస్తున్న వైద్యులు

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్:మండలంలోని చెట్టుపల్లిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో రోలుగుంట పిహెచ్‌సి వైద్యాధికారి కె.ధనలక్ష్మీ, ఈఎన్‌టి వైద్యులు ఎస్.స్వాతి, అర్థోపెడిక్ అసిస్టెంట్‌లు కరుణకుమారి, ఎ.హనుతేజలు గ్రామస్థులకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఇన్నం రత్నం, నాయకులు ఇన్నం రమణ, మాపూరి రాజుబాబు పాల్గొన్నారు.

గొలుగొండ:మండలంలోని జోగంపేట గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి శ్యాంకుమార్ ఆధ్వర్యంలో వైద్యులు కీర్తి, రాజు, శ్రీకాంత్‌లు గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కు నాగమణి, జోగంపేట సర్పంచ్ జువ్వల లక్ష్మి, సాలికమల్లవరం సర్పంచ్ పెదిరెడ్ల నూకరత్నం, వైసిపి అధికార ప్రతినిధి జక్కు అప్పలస్వామినాయుడు, వైసిపి ఎస్సీ సెల్ మాజీ మండల అధ్యక్షులు జువ్వల దేముడు, కార్యదర్శి రఘు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యులు

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM
E.P. 64/2022 in O.S. 150/2022

Between:
Smt. Palla Appayyamma . . . Decree Holder
And:
Smt. Buddala Varalakshmi . . . Judgement Debtors

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటిషన్‌లో డిక్రీ బాకీ+ వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం పై తెలిపిన జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్తిని **తేది: 14-03-2024న** వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున వేలం **తేది: 14-03-2024న ఉదయం గం. 10-30 ని॥లకు నుండి సా॥ గం. 5.00** మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలం పాటలో పాల్గొనదలచిన ఆసక్తి గల వారు పై తేదీన పై తెలిపిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరై వేలం షరతులుకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

All that part and parcel of the Zeroithy Land measuring an extent of Ac. 0-49 cents or 0.196 hectors, covered by S.No. 17/4, situated at Venkatapuram Village, Padmanabham Mandal, Visakhapatnam District and bounded as follows:
North: Zeroithy Land belongs to Barla Peda Suridu
South: Zeroithy Land belongs to Barla Gangulu
East : Allu Polipalli Tadipendi
West: Zeroithy Land belongs to Karri Suridu & Others

T.JEEVAN
BUDDHA (S) HEMLATHA
Advocates,
Cell : 7032644015

IN THE HONORABLE COURT OF THE 4Th ADDITIONAL DISTRICT JUDGE CUM MACT, SC&ST (POA) ACT AT SRIKAKULAM
M.V.O.P. No. 238/2023

Between: **Ippili Ramesh** ...Petitioner
And: **Ande Satishkumar& Others** ...Respondents

To,
R-1: Ande Satishkumar S/o Suryarao, Hindu, aged about 31 years, resident of D.No.25-1-18/13, Pathakamavanipalem, Nadupuru Village, Pedda Gantyada 530044. driver of Mandalam, Visakhapatnam District, Andhra Pradesh Mahindra Xylo Car bearing registration No.AP 30 Y 6907.

That the above named Petitioner has filed the above M.V.O.P. for claiming compensation under M.V. Act, against you and 2 others and the same is posted to **07-03-2024** for your appearance before the Honourable Court. Therefore you are hereby directed to appear before the Honourable Court on**07-03- 2024 at 10-30 A.M.,** either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

T LAKSHMI NAIDU
B.R. APPALA NAIDU
ADVOCATES, SRIKAKULAM.

IN THE HONORABLE COURT OF THE 4Th ADDITIONAL DISTRICT JUDGE CUM MACT, SC&ST (POA) ACT AT SRIKAKULAM
M.V.O.P. No. 237/2023

Between:**Vadada Sukanya** ...Petitioner
And: **Ande Satishkumar & others** ...Respondents

To,
R-1: Ande Satishkumar S/o Suryarao, Hindu, aged about 31 years, resident of D.No.25-1-18/13, Pathakamavanipalem, Nadupuru Village, Pedda Gantyada 530044. driver of Mandalam, Visakhapatnam District, Andhra Pradesh Mahindra Xylo Car bearing registration No.AP 30 Y 6907.

That the above named Petitioner has filed the above M.V.O.P. for claiming compensation under M.V. Act, against you and 2 others and the same is posted to **07-03-2024** for your appearance before the Honourable Court. Therefore you are hereby directed to appear before the Honourable Court on**07-03- 2024 at 10-30 A.M.,** either in person or through an Advocate, failing which the matter will be decided as per Law in your absence.

T LAKSHMI NAIDU
B.R. APPALA NAIDU
ADVOCATES, SRIKAKULAM.

టిడ్కో గృహాల పేరుతో..

రూ.10 కోట్లతో అయ్యన్న ఇంటి నిర్మాణం

-టిడిపి హయాంలో అభివృద్ధి ఏదీ? - ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్

మాట్లాడతున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: టిడ్కో గృహాల పేరుతో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు రూ.10కోట్లతో ఇల్లు కట్టుకున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీలోని టిడ్కో ఇళ్లను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ, గత తెలుగుదేశం ప్రభుత్వంలో హయాంలో టిడ్కో గృహాలను పూర్తి చేయాల్సిన అయ్యన్నపాత్రుడు గాలికొదిలేశారన్నారు. ఈ గృహాలకు సంబంధించి 15.01.2018లో టెండర్ పూర్తయిందన్నారు. కాంట్రాక్టు అగ్రిమెంట్ 2018 ఫిబ్రవరిలో చేసుకున్నారన్నారు. 2019 మే నెలలో మొత్తం గృహాలన్ని పూర్తి చేయాల్సి ఉండగా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. 300 చదరపు గజాల ఇళ్లు 384 ఇళ్లు 2019 నాటికి పూర్తి కావాల్సి ఉందన్నారు. 365 చదరపు గజాలకు సంబంధించి 336 ప్లాట్లకు కేవలం 180 మాత్రమే శ్లాబ్ మాత్రమే వేశారన్నారు. 430 చదరపు గజాలకు సంబంధించి 1104 ప్లాట్లకు గాను 750కు మాత్రమే శ్లాబ్ వేశారన్నారు. వెంకటేశ్వరస్వామి గుడి నుంచి పెదబొడ్డేపల్లి వరకు రోడ్డు నిర్మాణంకు 3 కోట్లతో శిలాఫలకం వేసి ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. అయ్యన్నపాత్రుడు సొంత ఊరు అల్లిపుడిలో రోడ్డు కూడా వేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కమిషనర్ రవిబాబు పాల్గొన్నారు.

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి -వడ్డాది: బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో జనసేన పార్టీ మండల శాఖ కారదర్శ డిఎస్ నాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 60మంది జనసేనలో చేరారు. చోడవరం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ పివిఎస్ఎన్ రాజు వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగానవీన్ మాట్లాడుతూ , వైసీపీ కార్యకర్తలు 60 మంది జనసేన పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జనసేన, టిడిపి ఉమ్మడిగా ఎవరికి టికెట్ ఇచ్చినా అందరూ కలిసి పని చేస్తామని తెలిపారు. జనసేన అధినేత ఏ నిర్ణయం తీసుకున్నా ఆయనతోనే కలిసి పని చేస్తామని తెలిపారు. ధర్మశ్రీతో వ్యక్తిగత విబేదాలు లేవని, అభివృద్ధిపై ప్రశ్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్యపేట మండల జనసేన పార్టీ కార్యకర్తలు సయ్యపు రెడ్డి నవీన్, తుంపాల రమేష్, గుండు గణేష్, ఎడ్ల రాంమూర్తి, అధపా నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

'కుళాయిలకు అక్రమంగా మోటార్లు అమరిస్తే చర్యలు'

ప్రజాశక్తి-కొత్తకోట:ఇటీవల ఇంటింటికీ వేసిన కుళాయిలకు కొంత మంది అక్రమంగా మోటార్లు అమర్చుతున్నారని, తక్షణమే వీటిని తొలగించాలని కొత్తకోట పంచాయితీ కార్యదర్శి కృష్ణమోహన్ శుక్రవారం తెలిపారు. స్థానిక సోమిరెడ్డి వీది, పెద్ద సోపా వీధి, మార్కెట్ ఏరియా వంటి కొన్ని ప్రాంతాలలో ఇంటింటికి కుళాయి లు పనిచేయడం లేదు. నీరు రాక పోవడంతో కొంత మంది మహిళలు పంచాయతీ కార్యదర్శికి శుక్రవారం పిర్యాదు చేశారు. దీనిపై కార్యదర్శి విచారించగా కుళాయిలకు నేరుగా మోటార్లను అమర్చడంతో నీరందలేదని తెలిపారు. మోటార్లను తొలగించి అందరికీ నీరు వచ్చేలా చూస్తా మన్నారు. నిబందనలకు విరుద్ధంగా కుళాయిలకు మోటార్లను అమర్చుతున్న ప్రైవేటు ప్లంబర్లకు నోటీసులు జారీ చేస్తున్నామని తెలిపారు.

ఘనంగా అడవిరాజుల బాబు పండగ

ప్రజాశక్తి -కోటవురట్ల:మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో అడవి రాజుల బాబు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాలలో పంట పొలాల్లో రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాపురం, వెంకటాపురం, కైలాసపట్నం సహా పలు గ్రామాలలో మహిళలు పాల్గొని మొక్కుబడులు చెల్లించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విందు భోజనాల్లో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **CHILUKURI VEDITHA** (New Name), W/o CHILUKURI NARESH KUMAR, previously called BODA MONIKA (Old Name), Resident of H.No: 38-37-30-SF-1, 3rd Floor, Bhaskar gardens, Marripalem, Visakhapatnam, Andhra Pradesh-530018. Now changed my name from **BODA MONIKA** (Old Name) to **CHILUKURI VEDITHA** (New Name). Hence be called as **CHILUKURI VEDITHA.** This is for kind information to all concerned.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

ఎన్నికలకు సిద్ధం కావాలి: ధర్మశ్రీ

ప్రజాశక్తి -రావికమతం:మేము సిద్ధం మా బూతు సిద్ధం పేరు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఎన్నికల సన్నాహ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ నెలలో జరిగే ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి సచివాలయ పరిధిలోను బూతు లెవెల్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, ఓటర్లను సమాయత్తం చేసేందుకు పార్టీ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, క్యాడర్ అంతా సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రజలందరికీ అర్హత ప్రామాణికంగా తీసుకొని సంక్షేమ ఫలాలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలా రాజు, మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ జగ్గారావు, దేవా, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఉపాధ్యాయునికి ఘన సత్కారం

సత్కరిస్తున్న డిఇఒ చంద్రకళ

ప్రజాశక్తి రావికమతం:విశాఖపట్నం జిల్లాలో వివిధ మండలాల్లో భవిత కేంద్రాలలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులకు, ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చినందుకుగాను, విభిన్న ప్రతిభావంతులకు అందించిన సేవలకు గాను అనకాపల్లి జిల్లా మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మి నాయుడును సమగ్ర శిక్షా కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ, విశాఖపట్నం జిల్లా విద్యాశాఖాధికారిణి చంద్రకళ, సమగ్ర శిక్ష జిల్లా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహితవిద్య సహిత విద్యా విభాగం అధికారి నరసింహం, జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం అధికారిణి గీతలు సత్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర శిక్ష సహిత విద్యా విభాగం, సహిత విద్యా విభాగం అధికారులు, కీ రిసోర్స్ పర్సన్ సునీల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:పరీక్షలు రాసే విద్యార్థులకు సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ ప్రెసిడెంట్ గౌతమ్ కోరారు. శుక్రవారం నర్సీపట్నం ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం మొదలైన ఇంటర్, త్వరలో మొదలు కానున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్షలు రాసే విద్యార్థులకు సమయానికి బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో బస్సులను నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల సెక్రటరీ రాజు పాల్గొన్నారు.

'ఉక్కు' పరిరక్షణ మహా పాదయాత్రకు మద్దతు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు, నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 3న ఉక్కు పరిరక్షణ పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. శుక్రవారం గాజువాక పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ, స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల సమస్య పరిష్కారంలో పూర్తిగా విఫలమైన వైసిపి ప్రభుత్వం, ఫ్యాక్టరీ విక్రయంలో కేంద్రానికి సిఎం జగన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు.ప్రైవేటీకరణ ఉచ్చు నుంచి స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు టిడిపి కట్టుబడి ఉందన్నారు గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు, టిఎన్‌టియుసిప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి, పెద్దాడ సోమినాయుడు వియ్యపు అప్పలనాయుడు, మొల్లి చిన్నోడు, గుమ్మడి నరేంద్రకుమార్, చెరుకూరి నాగేశ్వరరావు, మొల్లి పెంటరాజు పాల్గొన్నారు.

వయోజనులకు ఉచిత ఉపకరణాలు

ప్రజాశక్తి- సీతమ్మధార : కేంద్ర ప్రభుత్వ రాష్ట్రీయ వయోజన పథకం కింద 60ఏళ్ల దాటిన వృద్ధులకు దృష్టి, వినికిడి సమస్యలకు సంబంధించిన ఉపకరణాలను ఉచితంగా అందజేస్తారని మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలిపారు. ఈ మేరకు ఈనెల 3న కైలాసపురం డిఎల్‌బి గ్రౌండ్‌లో వైద్యశిబిరం నిర్వహిస్తారని, ఉత్తర నియోజకవర్గ ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ, రుషికొండను నాశనం చేసి, ప్రజాధనంలో భవనాలను నిర్మించినసిఎం జగన్‌రెడ్డి, అక్కడకు ఎవరినీ అనుమతించకపోవడమేంటని ప్రశ్నించారు. సిఎంజగన్ నియంత పోకడకు రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

సిఎం సహాయనిధి అందజేత

ప్రజాశక్తి -మధురవాడ : జివిఎంసి 8వ వార్డు బింద్రానగర్‌లో పుట్టకతో మూగ, వినికిడి సమస్యతో బాధపడుతున్న ఏడేళ్ల ఎస్.జస్విత ఆపరేషన్, ఇతర వైద్యఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.ఐదు లక్షల చెక్కును స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్రవారం బాధిత బాలికకు అందజేశారు. ఇప్పటికే బాలిక జస్విత వైద్యానికి తల్లిదండ్రులు చాలా ఖర్చు చేయగా, ఆపరేషన్ చేయించే ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఎమ్మెల్యే ముత్తంశెట్టిని ఆశ్రయించగా, ఆయన సిఫార్స్ మేరకు సిఎం సహాయనిధి సాయం మంజూరైంది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెక్కును అందజేశారు.

సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం పెరగాలి

ప్రజాశక్తి -తగరపువలస :ఎటువంటి సవాళ్లనైనా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకోవాలని యువతకు జెఎన్‌టియు విజయ నగరం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె వెంకటసుబ్బయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం దాకమర్రి రఘు విద్యాసంస్థల ఆధ్వర్యాన 3వ వైర్‌లెస్, యాంటినా మైక్రోవేవ్ సింపోజియంను ప్రారంభించారు. విద్యార్థులకు ఉపయుక్తంగా నిలిచే ఈ తరహా అంతర్జాతీయ సదస్సులు నిర్వహించడంశుభ పరిణామమన్నారు. కంప్యూటర్ సైన్స్‌తో పాటు ఇతర శాస్త్రాలకు సమాన ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉండనే విషయాన్ని యువత తెలుసుకోవాలని సూచించారుజనరల్ చైర్ డాక్టర్ పిఎస్ఆర్ చౌదరి, అమెరికాకు చెందిన రావ్.ఎస్ కన్సల్టెన్సీ నిర్వాహకులు డాక్టర్ సుధాకరరావు, నాసా జెఎల్‌పి ల్యాబ్స్ ప్రతినిధులు డాక్టర్ నాసిర్ చాహత్, డాక్టర్ పావులోఫో కార్డి, డాక్టర్ గౌరంగి గుప్తా, డాక్టర్ సిపై డెస్మండ్ సిమ్, డాక్టర్ ఆర్ రామిరెడ్డి పాల్గొన్నారు

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు గ్రీవెన్స్ నిర్వహించారు. కార్యాలయానికి వచ్చిన పలువురి సమస్యలను స్వయంగా విని, కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా సమస్యలకు సంబంధించి, వినతిపత్రాలను స్వీకరించి,సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీనిచ్చారు

విమ్స్‌లో స్ట్రోక్ యూనిట్ ప్రారంభం

- రోగులకు రూ.50 వేలు విలువచేసే ఇంజిక్షన్ ఉచితం

స్ట్రోక్ యూనిట్ ప్రారంభిస్తున్న డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు

ప్రజాశక్తి - అరిలోవ :విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో స్ట్రోక్ యూనిట్‌ను శుక్రవారం విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక ఒత్తిడితో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన రోగులు వేగంగా కోలుకునేందుకు అత్యాధునిక సదుపాయాలు, రూ.వేల విలువచేసే ఇంజిక్షన్లు, మందులతో స్ట్రోక్ యూనిట్‌ను ప్రారంభించామన్నారు. న్యూరాలజీ వైద్యులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికే న్యూరో సర్జరీ సేవలు విజయవంతంగా రోగులకు పూర్తిస్థాయిలో అందిస్తున్నామన్నారు.

రూ.50 వేల విలువచేసే ఇంజిక్షన్ ఉచితం

విమ్స్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన స్ట్రోక్ యూనిట్‌లో హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైన రోగులకు అత్యవసర సమయంలో అందించే రూ.50వేలు విలువ చేసే టేనెక్టెప్లేసే ఇంజిక్షన్‌ఉచితంగా ఇస్తామన్నారు. స్ట్రోక్, హార్ట్ ఎటాక్ కు గురైన రోగులను మూడు, నాలుగు గంటల వ్యవధిలో తీసుకొస్తే, వారికి ఈ ఇంజిక్షన్ సకాలంలో అందిస్తే తక్షణమే నయమౌతుందన్నారు. అవసరమైన రోగులు ఈ యూనిట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అతి త్వరలో మరిన్ని విభాగాలు

విమ్స్ ఆసుపత్రిలో అతి త్వరలో అధునాతన సదుపాయాలతో గ్యాస్ట్రోఎంటరాలజీ, ఊబకాయం, బర్న్‌వార్డులకు సంబంధించిన సేవలు అందుబాటులోకి తేనున్నట్లు డైరెక్టర్ రాంబాబు వెల్లడించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయన్నారు.

జాతీయ క్వాంటమ్ మిషన్‌తో దేశ సాంకేతిక ప్రగతి

- గీతం ఐపిఎ సమావేశంలో ఎన్‌పిఎల్ డైరక్టర్ వేణుగోపాల్

వేణుగోపాల్‌ను అభినందిస్తున్న గీతం ప్రతినిధులు

ప్రజాశక్తి- మధురవాడ : గణిత భౌతిక శాస్త్రాలు, కంప్యూటర్ సైన్స్‌లోని మౌలిక అంశాల ఆధారంగా పనిచేసే క్వాంటమ్ టెక్నాలజీతో దేశ సాంకేతిక ప్రగతి భవిష్యత్తులో కొత్త పుంతలు తొక్కనుందని న్యూఢిల్లీలోని నేషనల్ ఫిజిక్స్ లేబోరేటరి (ఎన్‌పిఎల్) డైరక్టర్ ప్రొఫెసర్ అచంట వేణుగోపాల్ వెల్లడించారు. ఇందుకోసం భారత ప్రభుత్వం రూ.6వేల కోట్లతో నేషనల్ క్వాంటమ్ మిషన్ ఫండ్‌ను నెలకొల్పిందన్నారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగం, ఐపిఎ విశాఖ శాఖ సంయుక్త ఆధ్వర్యాన యువ భౌతిక శాస్త్రవేత్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం కోసం ఇతర దేశాలపై ఆధారపడకుండా పూర్తి స్వదేశీ పరిజ్ఞానం అభివృద్ధికి క్వాంటమ్ మిషన్ దోహదపడుతుందన్నారు.

కొల్‌కత్తాలోని క్వాంటమ్ ఎకో సిస్టమ్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (క్యూఇటిసిఐ) డైరక్టర్ ప్రొఫెసర్ అరుణ్ కె.పతి, గీతం విశిష్ట ప్రొఫెసర్‌లు బి.ఆర్.టాటా, గురజాడ రవికుమార్. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెఎస్.కృష్ణ తదితరులు మాట్లాడుతూక్వాంటమ్ కంప్యూటింగ్ పరిజ్ఞానం ద్వారా వివిధ రంగాలలో ప్రయోజనాలను వివరించారు.గీతం భౌతిక శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ ఎమ్.చైతన్య, సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ కవిత, డాక్టర్ రమేష్ పాల్గొన్నారు.

126 మందికి కళ్లద్దాల పంపిణీ

ప్రజాశక్తి - ఆరిలోవ : గీతం ఆసుపత్రి, ఎన్‌టిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 12వ వార్డు ఆరిలోవ టిఐసి పాయింట్ వద్ద నిర్వహించిన కంటివైద్యశిబిరంలో దృష్టి లోపము న్నట్లు గుర్తించిన వారికి శుక్రవారం కళ్లద్దాలను పంపిణీ చేశారు. శుక్రవారం తోటగరువు టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు 126 మందికి కంటి అద్దాలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, బుడుమూరు గోందు, గాడి సత్యం, ఏడువాక సన్యాసిరావు, ఒమ్మి పోలారావు, కొత్తల గోపాల్, దువ్వి తాతారావు, బాలరాజు, బసవ దేవుళ్ళు పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-రోలుగుంట : ఐదేళ్ల లోపు పిల్లలకు ఈనెల 3, 4, 5 తేదీల్లో పోలియో చుక్కలు వేయనున్నామని బుచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సునీత అన్నారు. శుక్రవారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిహెచ్‌సీ ఆవరణలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,18 బూత్‌లకు 72 మంది సిబ్బందిని నియమించామన్నారు. డాక్టర్ శ్రీనివాసరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ద్రవ జీవామృతం తయారీకి డ్రమ్ముల పంపిణీ

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని తర్లువాడలో ప్రకృతి వ్యవసాయ రైతులకు కేంద్ర ప్రభుత్వం ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ బిఆర్‌బి నాయుడు కోరారు. శుక్రవారం ప్రధానమంత్రి అనుసుచిత జాతి అభ్యుదయ యోజన కింద ఎస్‌సి లబ్ధిదారులకు దవజీవామృతం తయారీకి డ్రమ్ములను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మజ్జి వెంకటరావు, డిపిఎం మోహనరావు, ఎస్‌సి కార్పొరేషన్ ఇఒ నిర్మల, ఝాన్సీ, చక్రి, భాస్కర్ పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ'పై విస్తృత ప్రచారం

ఇంటింటా ప్రచారంలో టిడిపి నేతలు

ప్రజాశక్తి -పిఎం పాలెం : జివిఎంసి ఆరో వార్డు పిఎం పాలెంలో బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించి, సూపర్ సిక్స్ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్డి సత్యనారాయణ, పెంటకోట బబ్బెలు, కొప్పాక రామకృష్ణ, తాడేల లక్ష్మి, కసిరెడ్డి లక్ష్మి పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం: జివిఎంసి ఒకటో జోన్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను డిప్యూటీ కలెక్టర్ మాధురి శుక్ర వారం పరిశీలించారు. సిబిఎం, సెయింట్ ఆన్స్, పిఎన్‌ఎం, ఉన్నత పాఠశాలలు,యాత కుమ్మరిపాలెం జివిఎంసి పాఠశాల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, ర్యాంపులు ఇతర సౌకర్యాలున్నదీ లేనిదీ పరిశీలించారు.

నేరాలు ఘోరాలు

ఫొటోగ్రాఫర్ అదృశ్యంపై ఫిర్యాదు

పోతన సాయి

ప్రజాశక్తి -మధురవాడ : ఫొటోగ్రాఫర్ అదృశ్యంపై పిఎం.పాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సిఐ రామకృష్ణ తెలిపిన వివరాలివి. జవిఎంసి ఆరో వార్డు బక్కనపాలేనికి చెందిన పోతన సాయి వృత్తిరీత్యా ఫొటోగ్రాఫర్. అవుట్‌డోర్ ఫొటోలు తీసే క్రమంలో మూడు రోజుల క్రితం రాజమండ్రి ఫొటో షూట్‌కు వెళ్తున్నట్లు ఇంట్లో తన తల్లికి చెప్పి వెళ్లాడు. తర్వాత అతని నుంచి సమాచారం లేకపోవడం, ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో సాయి తల్లి రమణమ్మ కొడుకు అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నటుల సిఐ తెలిపారు.

వెయ్యి లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం

ప్రజాశక్తి-చీడికాడ : మండలంలోని తురువోలు గ్రామం శివారులో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు వెయ్యి లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశామని ఎస్ఐ ఆర్.నారాయణరావు తెలిపారు నాటు సారా తయారు చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు.

కోడి పందేల శిబిరాలపై దాడి

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలో గండిగుండం ప్రాంతంలో కోడిపందేల శిబిరాలపై శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు నాలుగు పందెం కోళ్లు, రూ.14,250 నగదు స్వాధీనం చేసుకున్నారు.14 మందిని అదుపులోకి తీసుకుని, వారిపై సెక్షన్ 41 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ఆనందపురం సిఐ టివి.తిరుపతిరావు తెలిపారు.

పద్మనాభం: మండలంలోని పాండ్రంగి పంచాయతీసామయ్యవలసలో గోస్తనీ తీరంలో మామిడితోటలో కోడిపందేలపై సిఐ సిహెచ్ శ్రీధర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేశారు. నాలుగు కోళ్లు, పది బైకులు, ఏడు సెల్‌ఫోన్లు, రూ.15,640నగదు స్వాధీనం చేసుకుని, పదిమందిని అదుపులోకి తీసుకున్నారు.

ఫొటోగ్రాఫర్‌పై దాడి

ప్రజాశక్తి- పెందుర్తి : పెళ్లి వేడుకలో ఫొటోలు తీసేందుకు వచ్చిన ఫొటోగ్రాఫర్లపై దాడి ఘటనపై పెందుర్తి పోలీసులకు ఫిర్యాదు అందింది. సిఐ రామకృష్ణ చెప్పిన వివరాలివి. ఈనెల 29న జరిగిన పవన్ భరత్ వివాహంలో ఫొటోగ్రాఫర్లపై చైతన్య, అతని అనుచరులు దాడి చేశారని మురళి అనే వ్యక్తి పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

అనధికార భవన అంతస్తుకు రంధ్రం

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 24వ వార్డు, అరవై అడుగుల రోడ్డులో అనధికారికంగా నిర్మించిన భవనాల అదనపు అంతస్తులకు రంధ్రాలు పెట్టినట్లు మూడవ జోన్ టిపిఒ ప్రమీల తెలిపారు. 200 గజాల స్థలంలో నిర్మించిన ఈ భవనంపై పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పరిశీలన జరిపి,అనధికార అంతస్తుకు రంధ్రంపెట్టామన్నారు.

కాగా ఇదే వార్డు పరిధిలో పదుల సంఖ్యలో అనధికారిక నిర్మాణాలపై స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చినా జివిఎంసి పట్టణ ప్రణాళిక అధికారుల తూతూమంత్రపు చర్యలపై విమర్శలు వస్తున్నాయి. అధికార వైసిపి కార్పొరేటర్ ప్రమేయంతోనే అనధికారి నిర్మాణాలు జరుగుతున్నందునే వాటి జోలికి అధికారులు వెళ్లలేకపోతున్నారనే ఆరోపణలున్నాయి. దీనిపై జివిఎంసి కమిషనర్ దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

ఆలయం కనిపించడం లేదని చెట్లు నరికివేత

ప్రజాశక్తి - ఆరిలోవ :రోడ్డు మీద ప్రయాణించే వారికి ఆలయం సరిగ్గా కనిపించడం లేదనే భావనతో హనుమంతువాక, పెదగదిలి బిఆర్‌టిఎస్ రోడ్డు మార్గంలో ఏపుగా పెరిగిన చెట్లును నరికేస్తున్నా పట్టించుకునే దిక్కులేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హనుమంతువాక నుంచి పెదగదిలి వైపు బిఆర్‌టిఎస్ రోడ్డు, సింహగిరి కాలనీ, సర్వీసు రోడ్డుకు ఆనుకొని సాయిబాబా ఆలయం ఉంది. రహదారిన పోయే వారికి ఆలయం కనిపించడం లేదని చెట్టు నరికేస్తుండడంపై గతంలో స్థానిక సంఘాల నాయకులు జివిఎంసి అధికారులకు ఫిర్యాదు చేసారు. అయినా స్పందన లేకపోవడంతో మళ్లీ శుక్రవారం అదేపనికి పూనుకున్నారని ఆరోపిసుష్తన్నారు. దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

3న ఐడల్ గంధర్వ ఎంపికలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 3వ తేదీ ఉదయం 10 నుంచి 6 గంటల వరకు ఐడల్ గంధర్వ ఎపి - 2024 సంగీత కార్యక్రమానికి ఎంపికలు విశాఖ డాబాగార్డెన్స్ సమీపంలోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరుగుతాయని ఘంటసాల స్మారక పీఠం ఉత్తరాంధ్ర వ్యవస్థాపకులు డాక్టర్ పి.శరత్ చంద్ర తెలిపారు. శుక్రవారం ఉదయం పెదవాల్తేరులోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఈటీవీలో ప్రసారమైన పాడుతా తీయగా, స్వరాభిషేకం తర్వాత అటువంటి కార్యక్రమాలు ప్రస్తుతం ఏ టీవీ ఛానల్‌లోనూ రావడంలేదని తెలిపారు. తమకు ఘంటసాల మీద ఉన్న అభిమానంతో ఘంటసాల స్మారకపీఠం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఎంపికలలో ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, విశాఖపట్నం జిల్లాల నుంచి ఔత్సాహిక గాయనీ గాయకులు పాల్గొనాలని ఆయన కోరారు.

అదేవిధంగా మార్చి 4వ తేదీ సాయంత్రం అదే అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఐడల్ గంధర్వ ఎపి - 2024 లోగో ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటులు సుమన్, మిమిక్రీ ఆర్టిస్ట్ శివారెడ్డితో పాటు పలువురు విదేశీ వ్యాపారవేత్తలు, స్థానిక ప్రముఖులు హాజరవుతారని వెల్లడించారు. 101 ఎపిసోడ్లు పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో 40 ఎపిసోడ్లు ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి ఎంపికైన వారితో నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. మీడియా సమావేశంలో న్యూ జెర్సీ ఘంటసాల సంగీత కళాశాల వ్యవస్థాపకులు గేదెల దాము, ఘంటసాల స్వరపోషకులు ఎమ్మెస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రుషికొండపై భవనం దేనికో చెప్పలేని ప్రభుత్వం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రుషికొండపై నిర్మించిన భవనం దేనికి వినియోగించనున్నారో చెప్పలేని పరిస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని టిడిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పులు పాలే కాదు.. నవ్వుల పాలు కూడా చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. రూ.450 కోట్లతో నిర్మించిన కట్టడంపై గోప్యత ఎందుకున్నారు. డిఫెన్స్‌కు సంబంధించి నిర్మించే భవనాలపై మాత్రమే గోప్యత ఉంటుందని తెలిపారు. రూ.200 కోట్ల హరిత ప్రాజెక్టును కూల్చేశారని గుర్తు చేశారు. గడచిన నాలుగేళ్లుగా రుషికొండ ప్రాంతంలో నిర్బంధం కొనసాగిందని, అక్కడ జరిగే నిర్మాణం దేనికని మూడేళ్ళుగా అడుగుతున్నా నేటి వరకూ సమాధానం చెప్పలేదని అన్నారు. సిఎం క్యాంప్ ఆఫీసుకని ఓ మంత్రి అంటారని, మరో మంత్రి టూరిజం ప్రాజెక్టు అంటారని, ఇంతకీ ఏ మంత్రి మాటలు నమ్మాలని ప్రశ్నించారు.

మహా శివరాత్రి వేడుకలు ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పూర్ణా మార్కెట్‌లో కొలువుదీరిన శ్రీ దుర్గాలమ్మ శివరాత్రి పండగ రాట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై రాట వేసి శివరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో 35వ వార్డు వైసిపి అధ్యక్షులు అలుపున కనకరెడ్డి, ఆది విష్ణురెడ్డి, వాసుపల్లి సుబ్రహ్మణ్యం, మల్లా వెంకట విజయ్, తదితరులు పాల్గొన్నారు.

మహాసేన రాజేష్‌కు టికెట్ కేటాయింపు దారుణం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రానున్న ఎన్నికల్లో పి.గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ టికెట్‌ను వివాదాస్పదుడైన మహాసేన రాజేష్‌కు కేటాయించడం పట్ల బ్రాహ్మణ సంఘాలు భగ్గుమన్నాయి. టిడిపి నిర్ణయానికి నిరసనగా శనివారం నగరంలోని టిడిపి కార్యాలయాన్ని బ్రాహ్మణులు ముట్టడించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ నాయకులు విజయ్ సోమయాజులు, అయ్యలూరి నాగశాస్త్రి, శివగణేష్ శర్మ, అధికారుల అశోక్, వడ్డాది ఉదయ్ కుమార్ మాట్లాడుతూ రాజేష్ బ్రాహ్మణులపై తప్పుడు వ్యాఖ్యలు చేశారన్నారు. అతని ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు.

భువనేశ్వరిని సత్కరించిన విల్లూరి దంపతులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి విశాఖలో పర్యటించి శుక్రవారం తిరుగు పయనమైన నారా భువనేశ్వరిని టిడిపి విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33వ వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జి విల్లూరి తిరుమలదేవి దంపతులు ఎయిర్‌పోర్ట్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెను శాలువాతో సత్కరించి విల్లూరి చిన్నతల్లి ఛారిటబుల్ ట్రస్టు జ్ఞాపికను బహుకరించారు.

నవశకం వెబ్‌సైట్‌లో తొలగించిన

ఆదివాసీ వాల్మీకులను పునరుద్ధరించాలి

ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ్ మంచ్ జాతీయ కో - కన్వీనర్ మిడియం బాబూరావు

సమావేశంలో మాట్లాడుతున్న మిడియం బాబూరావు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ నవశకం వెబ్‌సైట్ నుంచి తొలగించిన పాడేరు ఆదివాసీ వాల్మీకులను తిరిగి చేర్చాలని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ్ మంచ్ జాతీయ కో - కన్వీనర్, మాజీ ఎంపీ మిడియం బాబూరావు డిమాండ్ చేశారు. గిరిజన స్పెషల్ డిఎస్‌సి తీయాలని, జిఒ నెంబర్ 3కి వెంటనే చట్టబద్ధతకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు చేయాలని కోరారు. శుక్రవారం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో డాక్టర్ మిడియం బాబూరావు మాట్లాడుతూ జిసిసి అటవీ ఉత్పత్తులైన పిక్క చింతపండుకు కిలో రూ.60, పసుపు కిలో రూ.200, కొండ చీపురు రూ.150, జీడి మామిడికి కిలో రూ.200 కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర కోసం జిసిసికి కనీసం రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజన గురుకులం నుండి ఆదివాసీ ఉపాధ్యాయులను గెంటి వేసే కుట్ర జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జనరల్ డిఎస్‌సిలో 6100 పోస్టులలో ఎస్‌టిలకు అన్యాయం జరిగిందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం ప్రకారం నడుచుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 2 శాతం పర్సెంటేజ్ ఉన్న గిరిజనేతరులకు 94 శాతం పోస్టులు కేటాయించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ఆదివాసీ ఎమ్మెల్యేలు, ఎంపీల చేతగానితనం వల్ల ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని విమర్శించారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.చిన్నంనాయుడు, విశాఖ జిల్లా కార్యదర్శి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ తీరును ఖండించండి

ప్రజాశక్తి పాడేరు:- రాజకీయస్వలాభం కోసమే వాల్మీకి ఉప తెగలను ఏపి ప్రభుత్వ పోర్టల్ లో మళ్లీ తొలగించారని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాల్ దేవ్ విమర్శించారు. శుక్రవారం పాడేరు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యాలయం ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు చిట్టిబాబు, నరేష్ లతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో మాదిరిగా మళ్లీ ప్రభుత్వ పోర్టల్ (సచివాలయం డి.ఎ. లాగిన్) లో గిరిజన తెగ ధ్రువ పత్రాలు పొందే విషయంలో గిరిజన ఉప తెగల జాబితా నుండి వాల్మీకి తెగను తొలగించారని, 34 తెగల గిరిజన జాబితాలో ఆప్షన్ లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక తెగను చేర్చడం లేదా తొలగించడం చేసే హక్కు లేదని తెలిపారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాజ్యాంగ ధిక్కారణకి ఒడిగట్టి తన ఇష్టానుసారంగా వాల్మీకి ఉప కులాన్ని వెబ్సైట్ నుండి తొలగించడం నేరమని, వెంటనే కారకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

చింతపల్లి:రెవెన్యూకి సంబంధించిన కుల వెబ్సైట్లోని గిరిజన తెగల జాబితాలో ఉన్న వాల్మీకి ఉపకులాన్ని ప్రభుత్వ క్యాస్ట్ వెబ్సైట్లో మళ్లీ తొలగించారని, దీనికి కారణమైన వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం చింతపల్లిలో స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గిరిజన జాబితాలో వాల్మీకి తెగ ఆప్షన్ కనబడలేదని సుమారు వారం రోజుల నుండి ఈ సమస్య ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఇదేమి అన్యాయమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబులు పాల్గొన్నారు.

ముగిసిన ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ ఆత్మగౌరవ యాత్ర

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తరాంధ్ర ఆత్మ గౌరవ యాత్ర విశాఖలో ముగిసింది. ఫిబ్రవరి 7న శ్రీకాకుళంలో మొదలయిన ఈ యాత్ర విజయనగరం, తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో సుమారు 1500 వందల కిలోమీటర్ల మేర కొనసాగి విశాఖలో ముగిసింది. ఈ సందర్భంగా విశాఖలో నిర్వహించిన సభలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మెట్టా రామారావు మాట్లాడుతూ 23 రోజులు పాటు సాగిన ఉత్తరాంధ్ర ఆత్మగౌరవ యాత్రలో అనేక సమస్యలను గుర్తించామన్నారు. సభలో పార్టీ రాష్ట్ర అధ్యకులు కర్రి ఆదిబాబు, ఉపాధ్యక్షులు కూన రామారావు, ప్రధాన కార్యదర్శి, ఎద్దు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

6న ఘాట్ రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఇసుకకొండ శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ ఘాట్ రోడ్డును ఈ నెల 6న ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. రూ.11 కోట్లతో ఈ ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. తుది దశకు చేరిన ఘాట్ రోడ్డు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు.

విఎంఆర్‌డిఎ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విఎంఆర్‌డిఎ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని సంస్థ నూతన చైర్మన్ సనపల చంద్రమౌళి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సిరిపురంలోని విఎంఆర్‌డిఎ కార్యాలయంలో ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తన కష్టానికి తగిన గుర్తింపు వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. తాను వార్డు స్థాయి నుంచి కష్టపడి వైసిపిలో ఈ స్థాయికి చేరుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో భీమిలి శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొండా రాజీవ్ గాంధీ, డిప్యూటీ మేయర్ సతీష్ పాల్గొన్నారు.

సంక్షోభంలో వ్యవసాయ రంగం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, రైతాంగాన్ని ప్రోత్సహించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవైపుగా చర్యలు చేపట్టడం లేదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తి అన్నారు. సిపిఐ విశాఖ జిల్లా సమితి సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి ప్రస్తుత దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అవలంబించాల్సిన వైఖరిని స్పష్టం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలను వైసిపి బిజెపికి తాకట్టు పెట్టిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో దానికి వంతపాడుతున్న వైసిపి, టిడిపి, జనసేన పక్షాలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, కసిరెడ్డి సత్యనారాయణ, కె.సత్యాంజనేయ పాల్గొన్నారు.

స్పందనకు 72 వినతులు

ప్రజాశక్తి-పాడేరు:సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ లో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 72 వినతులు అందాయి. జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత, జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట, ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాల మంజూరు, భూ సమస్యలు, అటవీ హక్కు పత్రాల మంజూరు వంటి సమస్యలపై పలువురు ఫిర్యాదులు సమర్పించారు. పెదబయలు మండలం ఇంజరి పంచాయతీ అంబీరుపాడు గ్రామానికి అంగన్వాడీ కేంద్రం మంజూరు చేయాలని గ్రామస్తులు కె.సూర నాయుడు, కె. చిన్నారావు తదితరులు వినతి పత్రం సమర్పించారు.. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.పద్మావతి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఇఇలు డి.వి.ఆర్.రాజు, కె.వేణుగోపాల్, పంచాయతీ రాజ్ పి.ఐ.యు ఇఇ. కె.లావణ్య కుమార్, డివి.ఓ. కొండలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్.కుమార్, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం. హేమలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ భాషా, ఐసిడిఎస్ పిడి. సూర్యలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - అరకులోయ రూరల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్ కోరారు. భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ (విశాఖపట్నం) ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 2024 అరకులో శుక్రవారం నిర్వహించారు. ఈ క్రీడా పోటీలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల పిడి ఎస్ అప్పారావు, పిఇటి ఎస్.నారాయణ పర్యవేక్షణలో జరిగాయి. విద్యార్థులు వాలీబాల్, కబడ్డీ పోటీలలో పాల్గొన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్, స్పోర్ట్స్ విభాగం ఇంచార్జ్ పి.నాగబాబు, ఎన్ఎస్ఎస్ పిఓ వై.విజయలక్ష్మిలు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని చెప్పారు.

విశాఖపట్నం - పలాస సేవలు పొడిగింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే అధికారులు విశాఖపట్నం-పలాస-విశాఖపట్నం ప్యాసింజర్ సేవలను సోంపేట-ఇచ్ఛాపురం మీదుగా బ్రహ్మపూర్ వరకు పొడిగించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో 08532 విశాఖపట్నం - బ్రహ్మపూర్ ప్యాసింజర్ స్పెషల్ మార్చి 3 నుంచి ప్రతిరోజూ సాయంత్రం 17:45 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి రాత్రి 23:10 గంటలకు బ్రహ్మపూర్ చేరుకుంటుంది. రైలు నెంబరు 08531 బ్రహ్మపూర్ - విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ మార్చి 4 నుంచి ప్రతిరోజూ ఉదయం 03:50 గంటలకు బ్రహ్మపూర్ నుంచి బయలుదేరి ఉదయం 09.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

ఎయు తెలుగు విభాగంలో బహుముఖ పోటీలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఆంధ్ర విశ్వకళాపరిషత్, డాక్టర్ దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా తెలుగు విభాగ సమావేశ మందిరంలో మహిళా సాధికారత - ఆవశ్యకత అనే అంశంపై శుక్రవారం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు, ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.నరసింహారావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.